సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం । 26 । ఆగస్టు । 2022



స్వచ్ఛ సచివాలయాలుగా..


- చురుగ్గా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం
- ఒక్కో దానికి రూ.3లక్షల కేటాయింపు
- ఉమ్మడి జిల్లాకు 965 మంజూరు

2లో

నిండుకుండల్లా రిజర్వాయర్లు

జోరుగా వర్షాలు కురుస్తుండడంతో వరదనీరు చేరి వట్టిగెడ్డ, మద్దిగెడ్డ రిజర్వాయర్లు నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి

2లో





తాటి..పోషకాల్లో మేటి

- సత్ఫలితాలనిస్తున్న పరిశోధనలు
- తాటి తాండ్ర, తాటి బెల్లం, నీరా తయారీ
- పందిరిమామిడిలో కొనసాగుతున్న పరిశోధనలు

సెంటర్‌స్ప్రెడ్‌లో..

మహోదయం

మహా నగరం.. మూడు బృహత్తర **కార్యక్రమాలకు** నేడు వేదికగా మారనుంది. ముఖ్య**మంత్రి వైఎస్ జగన్**మోహన్‌రెడ్డి సమక్షంలో ఈ కీలక **ఘట్టాలు ఆవిష్కృతం** కానున్నాయి. 25 వేల మంది వలం**టీర్లతో** 28 కిలోమీటర్ల మేర రికార్డు స్థాయిలో **సాగరతీర పరిరక్షణ** కార్యక్రమం నిర్వహిస్తుండగా.. అమె**రికాకు చెందిన** పార్లే సంస్థ ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, **రీసైక్లింగ్ నిర్వహించే** ప్రక్రియకు సీఎం జగన్ సమక్షంలో **రాష్ట్ర ప్రభుత్వంతో** ఒప్పందం చేసుకోనుంది. గ్రాడ్యుయే**ట్లకు ఉద్యోగ,** ఉపాధి అవకాశాలు కల్పించేందుకు **మైక్రోసాఫ్ట్ సంస్థతో** విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తూ **సరికొత్త ఒరవడికి** రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇలా శిక్షణ పొందిన ఐదు వేల మంది విద్యార్థులకు సీఎం జగన్ ధ్రువపత్రాలు అందించనున్నారు. - సాక్షి, విశాఖపట్నం

- మూడు బృహత్తర కార్యక్రమాలకు వేదికగా విశాఖ నగరం
- నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌కు పార్లే సంస్థతో ఒప్పందం
- జిల్లాలో రీసైకిల్ యూనిట్‌కు శ్రీకారం
- ఐదు వేల మంది విద్యార్థులకు ధ్రువపత్రాల అందజేత
- 25 వేల మందితో 28 కి.మీ మేర రికార్డు స్థాయిలో బీచ్ క్లీనింగ్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, వరుదు కల్యాణి

సీఎం పర్యటన ఇలా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం నగరంలో పర్యటించనున్నారు. గన్నవరం నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకు ఉదయం 9.50 గంటలకు చేరుకుంటారు. అక్కడ నుంచి 10.20కి ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు రానున్నారు. 10.30 గంటల వరకు అక్కడ ఏర్పాటు చేసిన పార్లే ఎగ్జిబిషన్ స్టాళ్లతో పాటు, బీచ్ క్లీనింగ్, ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి జీవీఎంసీ నిర్వహించిన కార్యక్రమాల స్టాళ్లను సందర్శించనున్నారు. ఏపీ ప్రభుత్వం, పార్లే సంస్థ మధ్య బీచ్ క్లీనింగ్, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, రీసైకిల్ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందం ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనుంది. అనంతరం సీఎం ప్రసంగించనున్నారు. 11.23 గంటలకు ఏయూ కాన్వొకేషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మైక్రోసాఫ్ట్ కార్యక్రమానికి హాజరవుతారు. అక్కడ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించడంతోపాటు వారికి ధ్రువపత్రాలు ప్రదానం చేస్తారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 12.10 గంటలకు ఎయిర్‌పోర్టుకు బయలుదేరుతారు. 12.40కు విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు గన్నవరం చేరుకుంటారు.

మైక్రోసాఫ్ట్ అత్యుత్తమ నైపుణ్య శిక్షణ

రాష్ట్రంలో ప్రతి గ్రాడ్యుయేట్ అత్యున్నత నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సంస్థతో కలిసి అడుగులు వేసింది. మైక్రోసాఫ్ట్ అప్‌స్కిల్లింగ్ ప్రాజెక్టు ద్వారా 1.62 లక్షల మందికి సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ ఇవ్వాలని నిర్దేశించుకోగా ఇప్పటికే 36 వేలమందికి వర్చువల్ శిక్షణ పూర్తయింది. ఇతర విద్యార్థులకు శిక్షణ ప్రక్రియ పురోగతిలో ఉంది. 2022 అక్టోబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి విద్యార్థులను స్టాఫ్ట్ స్కిల్స్‌లో అత్యుత్తమంగా తీర్చిదిద్దనున్నారు. ఏయూ కాన్వొకేషన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సర్టిఫికేషన్ కోర్సులు పూర్తిచేసిన విశాఖకు చెందిన ఐదు వేల మందికి ధ్రువపత్రాలు అందించనున్నారు.

25 వేల మందితో బీచ్ శుభ్రత

'చేయి చేయికలుపుదాం.. ప్లాస్టిక్‌ను నియంత్రిద్దాం.. బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచుదాం'.. శుక్రవారం ఉదయం జరిగే ఈ మహా యజ్ఞానికి జీవీఎంసీ నెల రోజుల ముందే శ్రీకారం చుట్టింది. సముద్ర తీర ప్రాంత పరిశుభ్రత కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు నగరంలోని పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థలు, ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలు, పలు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు మేము సైతమంటూ తరలివస్తున్నారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 28 కిలోమీటర్ల తీరంలో 40 ప్రాంతాల్లో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు 25 వేల మందితో పరిశుభ్రత కార్యక్రమం జరగనుంది. బీచ్‌లో వ్యర్థాలను వెలికితీసి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నగర ప్రజలు సంసిద్ధులయ్యారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ కార్యక్రమం వండర్ బుక్, లిమ్కా బుక్, గిన్నిస్ బుక్, వరల్డ్ రికార్డుల్లో స్థానం పొందే దిశగా జీవీఎంసీ ప్రయత్నం చేస్తోంది.



సిద్ధమైన ఏయూ కాన్వొకేషన్ మందిరం

ప్రాణాలు బలిగొన్న అతివేగం

- రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి
- బైక్‌లు ఢీకొనడంతో ఘటన
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ఇద్దరు డిగ్రీ విద్యార్థులు



ప్రమాద స్థలంలో జోసెఫ్ మృతదేహం

సాక్షి, పాడేరు/చింతపల్లి రూరల్: మితిమీరిన వేగం మూడు నిండు ప్రాణాలను బలిగొంది. వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. చింతపల్లి మండలం లంబసింగి మీదుగా మైదాన ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారిలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు మృత్యువాత పడ్డారు. మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మృతిచెందిన వారిలో ఇద్దరు డిగ్రీ విద్యార్థులు ఉన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చింతపల్లి మండలం మడిగుంట సమీపంలోని ప్రమాదకర మలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా వేగంగా వస్తూ ఢీకొన్నాయి. నర్సీపట్నంనుంచి వస్తున్న పల్సర్ బైకు, చింతపల్లి నుంచి లంబసింగి వైపు వస్తున్న మరోబైకు బలంగా ఢీకొనడంతో బైకులపై ప్రయాణిస్తున్న వారంతా రహదారిపై, తుప్పల్లో చెల్లా చెదురుగా పడిపోయారు. సంఘటన స్థలంలో డుంబ్రిగుడమండలం సొవ్వ గ్రామానికి చెందిన గుంట జోసెఫ్(22) అనే యువకుడు మృతి చెందాడు. గూడెంకొత్తవీధి మిగతా 2వ పేజీలో ▶





నర్సీపట్నం ఆస్పత్రిలో మృతి చెందిన మత్స్యరాజు, సన్ని



దొరగూడలో ఆంత్రాక్ లక్షణాలతో బాధపడుతున్న చిన్నారులు

దొరగూడలో ఆంత్రాక్స్ కలకలం

- ఏడుగురికి వ్యాధి లక్షణాలు
- గ్రామంలో రెండు నెలల వ్యవధిలో 40 మేకల మృతి
- మృతిచెందిన మేకలను తిన్న గిరిజనులు
- గ్రామంలో పర్యటించిన వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు
- వ్యాధి లక్షణాలు ఉన్న వారి నుంచి శాంపిల్స్ సేకరణ

ముంచంగిపుట్టు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ అత్యంత మారుమూల గ్రామమైన దొరగూడ గ్రామంలో గిరిజనులకు ఆంత్రాక్స్ భయం పట్టుకుంది. గ్రామంలో ఈ వ్యాధి లక్షణాలతో ఏడుగురు బాధపడుతున్నారు. వారం రోజుల వ్యాధిలో రోజుకు ఒకరికి చొప్పున వ్యాధి లక్షణాలు బయటపడుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. మొదట శరీరంపై చిన్న కురుపు వచ్చి, తరువాత శరీరం అంతా వ్యాప్తి చెందుతున్నాయి. ముఖ్యంగా ఈ వ్యాధి లక్షణాలు ఆరుగురి చిన్న పిల్లల్లో కనిపించాయి. కిల్లో విజయ్(2),కిల్లో తులసి(4),కిల్లో జోసెఫ్(4),కిల్లో వృతుల్(2),కిల్లో మంజుల(3),కిల్లో సుశాంత్(9 నెలలు) మిగతా 2వ పేజీలో ▶

27,28 తేదీల్లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

సాక్షి,పాడేరు: జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఈనెల 29న ఘనంగా నిర్వహించనున్నట్టు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహనరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 27, 28 తేదీల్లో జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్టు చెప్పారు. స్థానిక తలారిసింగి పాఠశాల మైదానంలో 27న ఆర్చరీ, అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు, 28న బ్యాడ్మింటన్, ఖోఖో, స్కేటింగ్ తదితర పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. 17ఏళ్లలోపు విద్యార్థినీవిద్యార్థులు పాల్గోవచ్చని, విద్యార్థుల పుట్టినతేదీ ధ్రువీకరణపత్రం ఉండాలని ఆయన తెలిపారు.

క్లుప్తంగా...

కొర్రా సచివాలయ సిబ్బందిపై కలెక్టర్ అసంతృప్తి

వీఆర్వోకు షోకాజ్ నోటీసు



కొర్రా గ్రామ సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

డుంబ్రిగుడ: మండలంలోని కొర్రా గ్రామ సచివాలయంలో రెవెన్యూ సేవలు సక్రమంగా అందించడం లేదని కలెక్టర్ సుమిత్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయం నుంచి మూడు నెలలుగా ఒక మ్యుటేషన్ నిర్వహించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ సంబంధిత వీఆర్వోకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. గురువారం ఆయన సచివాలయాన్ని సందర్శించి, రికార్డులు,హాజరు పట్టికలను తనిఖీ చేశారు. అక్కడ నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ సచివాలయ భవనాన్ని పరిశీలించారు. మరో రెండు నెలల్లో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయ పరిధిలో పలువురికి రేషన్ కార్డులు లేకపోవడాన్ని తెలుసుకున్న కలెక్టర్ ఇందుకు మ్యుటేషన్ జరగకపోవడమే కారణమని గుర్తించారు. ఈ నేపథ్యంలో వీఆర్వోకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. సిబ్బంది సచివాలయంలో ఉండాలని, విధి నిర్వహణలో భాగంగా బయటకు వెళ్తే తప్పనిసరిగా మూమెంట్ రిజిష్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులు అంగన్‌వాడీ కేంద్రాలను తరచూ సందర్శించి, పిల్లల పెరుగుదల వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి తరచూ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు సందర్శించి నివేదికలు సమర్పించాలన్నారు. నాడు–నేడు అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. సర్పంచ్ అర్జున్, తదతరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ బాధ్యతల స్వీకరణ

సాక్షి, పాడేరు: గ్రామీణ నీటి సరఫరా విభాగం పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఈ)గా లీలా కృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణా జిల్లా అవనిగడ్డలో డీఈగా పనిచేస్తున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పదోన్నతి కల్పించి పాడేరు ఈఈగా నియమించింది. పాడేరు, పెదబయలు డీఈలు గోపాలకృష్ణ, ప్రకాష్‌రావు, ఏఈలు రమేష్‌బాబు, కురేషి, విజయ్‌కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ గుప్త, సీనియర్ అసిస్టెంట్లు సత్యవతి, రాజు మురళికృష్ణ, రాజు, ఇతర సిబ్బంది ఆయనకు పూలమొక్కలు అందజేసి అభినందనలు తెలిపారు. ఇంత వరకు ఇక్కడ ఇన్‌చార్జి ఈఈగా పనిచేసిన జవహర్ కుమార్‌కు ఈఈగా పదోన్నతి కల్పిస్తూ అనంతపురం జిల్లాకు బదిలీ చేసిన విషయం విధితమే. దీంతో ఆయన కూడా ఇక్కడ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. లీలా కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాల మేరకు గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ పథకం పనులను త్వరితగతిన పూర్తి చేసి ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామని చెప్పారు.

స్వచ్ఛ సచివాలయాలుగా..

- చురుగ్గా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం
- ఒక్కో దానికి రూ.3లక్షల కేటాయింపు
- ఉమ్మడి జిల్లాకు 965 మంజూరు
- ఇప్పటివరకు 220 పూర్తి
- నవంబర్ నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు



మారిడిపూడి సచివాలయంలో పూర్తయిన టాయిలెట్ నిర్మాణం

సాక్షి, అనకాపల్లి: గ్రామ, వార్డు సచివాలయాల వద్ద సామూహిక మరుగుదొడ్ల నిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయి. ‘స్వచ్ఛభారత్ మిషన్’లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఇవి నవంబర్ నాటికి వినియోగంలోకి రానున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఒక్కో దానిని రూ.3 లక్షలతో వీటిని నిర్మిస్తున్నారు. ఉద్యోగులు, సచివాలయాలకు వచ్చే వారి సౌకర్యార్థం వీటిని ఏర్పాటుచేస్తున్నారు. అనకాపల్లి, విశాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో 965 గ్రామ, వార్డు సచివాలయాల వద్ద వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 28.95 కోట్లను మంజూరు చేసింది. ఇప్పటికే మూడు జిల్లాల పరిధిలో 220 నిర్మాణం పూర్తిగా, మరో 312 సగానికి పైగా పూర్తయ్యాయి. మిగిలిన 435 గ్రామ, వార్డు సచివాలయాల్లో నవంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

జిల్లా	మంజూరు	పూర్తయినవి
అనకాపల్లి	464	115
విశాఖపట్నం	57	39
అల్లూరి సీతారామరాజు	344	66

మోడల్ టాయిలెట్ల నిర్మాణం



స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా సచివాలయాల వద్ద మోడల్ టాయిలెట్లగా నిర్మిస్తున్నాం. ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోపే వీటిని పూర్తిచేస్తాం. విశాఖ జిల్లాలో 57లో 39 పూర్తయ్యాయి.

–కేవీ శివానంద కుమార్, డీఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈవో

నిండుకుండల్లా రిజర్వాయర్లు



నిండుకుండలా పొంగిపొర్లుతున్న వట్టిగెడ్డ రిజర్వాయర్

రాజవొమ్మంగి/అడ్డతీగల: వట్టిగెడ్డ, మద్దిగెడ్డ రిజర్వాయర్లు నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి. బుధవారం రాత్రి ఎగువన కురిసిన భారీ వర్షానికి రక్షిత అటవీ ప్రాంతంలో గల వట్టిగెడ్డ రిజర్వాయర్‌లోకి పూర్తిస్థాయిలో నీరు చేరింది. ఈ రిజర్వాయర్ నుంచి తంటికొండ, వట్టిగెడ్డ, దూసరపాము, డి. మల్లవరం తదితర గ్రామాల్లోని దాదాపు 3వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఆయకట్టు భూముల్లో ఇప్పటికే వరినాట్లు పూర్తికాగా ప్రస్తుతం పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయి. దీంతో పాటు పంట కాలానికి (దాదాపు 100 రోజులకు) సరిపడా రిజర్వాయర్ లోకి మరోసారి వరద నీరు వచ్చి చేరడంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

మద్దిగెడ్డ జలాశయం నుంచి వరదనీరు విడుదల

అడ్డతీగల: స్థానిక మద్దిగెడ్డ జలాశయంలోకి వరదనీరు అధికంగా వచ్చి చేరడంతో బుధవారం రాత్రి 9 గంటల సమయంలో రెండవ గేటు 5 సెంటీమీటర్ల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడిచిపెడ్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 188 మీటర్లు కాగా, 187.5 మీటర్లు నీటినిల్వను ఎప్పుడూ ఉంచుతారు. జలాశయానికి ఎగువప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా బుధవారం అధిక స్థాయిలో నీరు వచ్చి చేరింది.దీంతో రెండవ గేటుని 5 సెంటీమీటర్ల మేర పైకి ఎత్తి గంటకు 112 క్యూసెక్కుల నీటిని దిగువకు విడిచిపెడుతున్నట్టు ఏఈ గోపీకృష్ణ తెలిపారు. జలాశయం నుంచి దిగువకు విడిచిపెడుతున్న నీరు ఏలేరు వాగులో కలుస్తోంది. దీంతో ఆ వాగు పోటెత్తుతోంది. ఇప్పటికే ఏజెన్సీలో కన్నేరు,ఏలేరు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మరో పక్క మద్దిగెడ్డ జలాశయం నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ఏలేరు వాగుకి అవతలివైపు పరీవాహక గ్రామాలైన పింజిరికొండ,కొత్తపాలెం,ఊట్లపాలెం,కృష్ణవరం,గడిచిన్నంపాలెం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏలేరు వాగులోకి దిగవద్దని అధికారులు హెచ్చరించారు.


ప్రాణాలు బలిగొన్న అతివేగం

▶ 1వ పేజీ తరువాయి

మండలం డేగలపాలెం గ్రామానికి చెందిన పాంగి మత్స్యరాజు(23), పాంగి సన్ని(22)లు తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు పొర్లుబంద గ్రామానికి చెందిన గెమ్మెలి చిన్నబ్బాయి, మరో యువకుడు గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డేగలపాలెం గ్రామానికి చెందిన పాంగి మత్స్యరాజు, పాంగి సన్నిలు మరణించారు. మృతి చెందిన జోసెఫ్, మత్స్యరాజులు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్నారు. ఈ సంఘటనతో జి.కె.వీధి మండలం డేగలపాలెం, సొవ్వ గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పాడేరు, అరకులోయ ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణలు విచారం వ్యక్తం చేశారు. నర్సీపట్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఎస్ఐ ఆలీ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద సంఘటనకు కారణాలు తెలుసుకున్నారు. జోసెఫ్ మృతదేహాన్ని చింతపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

దొరగూడలో ఆంత్రాక్స్ కలకలం

▶ 1వ పేజీ తరువాయి



వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న చిన్నారి సుశాంత్



కాలినడకన అటవీ ప్రాంతంలో వెళ్తున్న వైద్యాధికారులు,సిబ్బంది

అనే చిన్నారులతో పాటు కిల్లో లక్ష్మణ్(25)అనే వ్యక్తికి వ్యాధి లక్షలు ఎక్కువగా ఉన్నాయి. గత రెండు నెలల వ్యవధిలో 40 మేకలు విరోచనాలతో మృతి చెందగా వాటి మాంసాన్ని గ్రామస్తులంతా తిన్నారు. దీనివల్లే తమకు ఆంత్రాక్స్ సోకిందనే భయం వేస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రామాన్ని సందర్శించిన వైద్యాధికారులు

దొరగూడలో ఆంత్రాక్స్ లక్షణాలతో గిరిజనులు బాధపడుతున్నారనే విషయం తెలుసుకున్న పాడేరు ఏడీఎంఅండ్‌హెచ్‌వో లీలాప్రసాద్,జిల్లా టీబీ కంట్రోల్ అధికారి విశ్వేశ్వరనాయుడు, లబ్బూరు వైద్యాధికారి ప్రతాప్,పాడేరు పశు సంవర్ధక శాఖ ఏడీ రాజారవికుమార్, కిలగాడ పశు వైద్యధికారి సౌజన్యదేవితో సిబ్బంది లక్ష్మీపురం పంచాయతీ సంగంవలస వరకు వాహనాలతో చెరుకుని అక్కడ నుంచి కాలినడకన ఐదు కొండలు, మూడు వాగులు దాటుకొని 15 కిలో మీటర్లు అటవీ ప్రాంతం గుండా ప్రయాణించి అతి కష్టం మీద గ్రామానికి చేరుకున్నారు.వ్యాధి లక్షణాలతో బాధపడుతున్నా ఏడుగురిని పరిశీలించి, రక్త పరీక్షలు నిర్వహించి, శాంపిల్స్ సేకరించారు.అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వివిధ వ్యాధులతో బాధపడుతున్న 52 మందికి వైద్య సేవలు అందించారు. ఏడుగురి గిరిజనులకు ఆంత్రాక్స్ లక్షణాలున్నట్టు అనుమానం ఉందని ,వీరి శాంపిల్స్ విశాఖ కేజీహెచ్‌కు పంపిస్తున్నామని ఏడీఎంఅండ్‌హెచ్‌వో లీలా ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్,సుబ్రహ్మణ్యం,చిట్టిబాబు,రాజారావు,జనకమ్మ,భాగ్యవతి,తులసిరాం తదితరులు పాల్గొన్నారు.



వ్యాధిగ్రస్తుని చేతిపై కురుపులు



ఆంత్రాక్ అనుమానితులను పరిశీలిస్తున్న వైద్యాధికారులు

ఆస్పత్రుల నిధుల వినియోగంపై పర్యవేక్షణ తప్పనిసరి

రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న పీవో సూరజ్‌గనోరే

రంపచోడవరం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిధుల వినియోగంపై ఏడీఎంహెచ్‌వో తప్పని సరిగా పర్యవేక్షణ చేయాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశించారు. నిధుల వినియోగంపై ఐటీడీఏ సమావేశం హాలులో ఏడీఎంహెచ్‌వో, పీహెచ్‌సీల వైద్యులు, ఏరియా ఆస్పత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ వచ్చిన నిధుల వివరాలు సంబంధిత రిజిష్టర్‌లో తప్పకుండా నమోదు చేయాలని, అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు సంబంధించిన సీనియర్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఇప్పటి వరకు పీఎం మాతృ వికాస్ యోజన, జనని సురక్ష యోజన, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ పథకం నిధుల వినియోగంపై పీవో సమీక్షించారు. ఈ రెండేళ్లలో ఎంత ఖర్చు చేశారో ఆరా తీశారు. ప్రసవానికి 15 రోజుల ముందే గర్భిణులను ఆస్పత్రుల్లో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్‌వో అనూష, పర్యవేక్షకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

టీ దుకాణంలోకి దూసుకువెళ్లిన కారు

చోడవరం : వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న షాపుల్లోకి దూసుకువెళ్లి బోల్తాపడింది. భారీ ప్రమాదమే తప్పింది. వివరాల్లోకి వెళితే... బీఎన్‌రోడ్డులో వెంకన్నపాలెం- గోవాడ మధ్యలో ఈ ప్రమాదం జరిగింది. విశాఖపట్నం నుంచి వస్తున్న కారు వెంకన్నపాలెం దాటాక శ్రీసాయినాథ్ టైల్స్ షాపు పక్కనే ఉన్న టీస్టాల్‌లోకి దూసుకుపోయింది. కారు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంబాన్ని ఢీకొని బోల్తాపడి పక్కనే ఉన్న దొడ్డి చక్రధరరావు టీషాపులోకి దూసుకుపోయింది. ఆ సమయంలో షాపులో ఎవరు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సైనికుల స్వయం ఉపాధికి రుణాలు

మహారాణిపేట (విశాఖ దక్షిణ) : జిల్లాలోని మాజీ సైనికులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి పొందేందుకు పీఎంఈజీపీ పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ పథకం ద్వారా మాజీ సైనికులు వారికి ఇష్టమైన స్వయం ఉపాధి వ్యాపారం ఏర్పాటు చేసుకోవచ్చునని, దాని ద్వారా కొంత మందికి జీవనోపాధి కల్పించడానికి వీలు కలుగుతుందని జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి.సత్యానందం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి పథకం కోసం రూ.25 లక్షల వరకు ఉత్పత్తి రంగంలో పరిశ్రమలు, రూ.10 లక్షల లోపు సేవా రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి వివిధ బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయని వివరించారు. యూనిట్స్ ఏర్పాటు చేయడానికి మాజీ సైనికులు తమ ప్రాజెక్టు మొత్తంలో 5 శాతం పెట్టుబడి పెట్టాల్సి ఉందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 25 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల మాజీ సైనికులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో www.kviconline.gov.in వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు. వివరాల కోసం కంచరపాలెంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో గల ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలిని సంప్రదించాలని సత్యానందం తెలిపారు.

ఉత్తమ గురువుల జిల్లా అవార్డులకు నేటి నుంచి దరఖాస్తులు

ఆరిలోవ (విశాఖ తూర్పు): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం ఈ నెల 26 నుంచి దరాఖాస్తు చేసుకోవాలని డీఈవో ఎల్.చంద్రకళ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కేటగిరి – 1లో రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, ఐటీడీఏ, ఎయిడెడ్, ఏపీఆర్ఐఈఎస్, ఏపీఏస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్, ఏపీటీఐఈఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీజీటీ, పీజీటీలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కేటగిరి – 2లో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, ఐటీడీఏ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, గ్రేడ్ – 2 పండిట్స్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీటి కోసం ఈ నెల 26 నుంచి 29 వరకు దరఖాస్తులను డీఈవో కార్యాలయానికి అందజేయాలని ఆమె కోరారు. అవార్డుల కోసం ఉపాధ్యాయులు కనీసం 15 సంవత్సరాల సర్వీస్ కలిగి ఉండాలని సూచించారు. గతంలో జిల్లా స్థాయి అవార్డు పొందినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అయితే గతంలో జాతీయ స్థాయి అవార్డు పొందినవారు మాత్రం అనర్హులని ఆమె తెలిపారు. క్రమశిక్షణా చర్యలకు గురైనవారు, క్రిమినల్ కేసులు ఉన్నవారు కూడా ఈ అవార్డులకు అనర్హులని తెలిపారు.

కొత్తకోటలో ప్రభుత్వ భూముల కబ్జా

- తప్పడు సర్వే నంబర్లతో రిజిస్ట్రేషన్లు
- స్థానిక అధికారుల సహకారంపై ఆరోపణలు
- జిల్లా కలెక్టర్‌కు స్థానిక నాయకుల ఫిర్యాదు
- ప్రభుత్వ భూములను రక్షించాలంటూ పలువురు దీక్షలు

రావికమతం : మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామంలో రూ.కోట్లు విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. ఒక పక్క ప్రభుత్వ భవనాల నిర్మాణానికి స్థలాలు లేక ఇబ్బందులు పడుతుండగా మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న గ్రామ కంఠం, రెవెన్యూ భూములను నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి, వేరొక సర్వే నంబర్లతో రిజస్ట్రేషన్లు చేయించడం, ఆపై కోర్టులో వేసి కాలయాపన చేసి ఆక్రమించడం, చిన్నపాటి షెడ్‌లను నిర్మించడం చేస్తున్నారు. గ్రామ ఉప సర్పంచి స్వయంగా రెండు చోట్ల స్థలాల్లో జోక్యం చేసుకోవడం, స్వాధీనం చేసుకునేందుకు వచ్చిన అధికారులకు కోర్టులో ఉన్న భూముల్లోకి మీరెలా వెళ్తారంటూ బెదిరిస్తుండడంతో ఎవరూ అటుగా వెళ్లడం లేదు. దీంతో ఒక స్థలంలో కొన్నాళ్ల క్రితం ఒక షెడ్డు ఏర్పాటు కాగా, తాజాగా మంగళవారం మరో షెడ్డు నిర్మాణానికి ప్రయత్నించగా స్థానిక నాయకులు పలువురు అడ్డుకున్నారు. గ్రామంలో మెయిన్ రోడ్డును ఆనుకుని కోట్ల విలువ చేసే స్థలంలో


స్థానికులు అడ్డుకోవడంతో ఆగిన నిర్మాణం

సుమారు 30 సెంట్ల ప్రభుత్వ భూమి పలువురి నాయకుల చేతుల్లో ఉందని, ఆ ప్రభుత్వ భూమినంతా స్వాధీనం చేసుకుని ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ఉపయోగించాలని, వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, సర్పంచ్ కోన లోవరాజు, ఎంపీటీసీ సభ్యులు కుంచా లక్ష్మి, పూడి దేవ తదితరులు బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

పలువురు దీక్షలు

కొత్తకోటలో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానిక దళిత నాయకులు ఎద్దు అప్పారావు, ఏసు, గతంలో పట్టాలు పొందిన కనకం కుమార్తె కలిగొట్ల అరుణ తదితరులు గురువారం ఆ ఆక్రమిత షెడ్డు వద్ద దీక్షలు చేపట్టారు. వీరికి డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివలంక కొండల రావు, సీపీఐ మండల కార్యదర్శి జోగిరాజు సంఘీభావం తెలిపారు.


218 సర్వే నంబర్ భూమిలో వేసిన షెడ్డు


ప్రభుత్వ భూముల్ని కాపాడాలంటూ దీక్ష చేపట్టిన స్థానికులు

మరింత విస్తృతంగా ఆర్టీసీ సేవలు

- ఈడీ చింతా రవికుమార్

ఎంవీపీ కాలనీ (విశాఖ తూర్పు): ఆర్టీసీ సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేయాలని సంస్థ ఆథరైజ్డ్ ఏజెంట్లను ఏపీఎస్ ఆర్టీసీ జోన్ – 1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చింతా రవికుమార్ కోరారు. ఎంవీపీ కాలనీలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆథరైజ్డ్ టికెట్ బుకింగ్ ఏజెంట్లు, పార్సిల్ ఏజెంట్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని కోరారు. పార్సిల్ సరీ్వసు ద్వారా ఇంటింటికీ సత్వర సేవలతోపాటు వేగవంతమైన, సౌకర్యవంతమైన టికెట్ల బుకింగ్‌పై దృష్టి సారించాలని సూచించారు. ఈ దిశగా జోన్ – 1 పరిధిలో విశేష సేవలందిస్తున్న పలువురు ఏజెంట్లను సత్కరించారు.


టికెట్ బుకింగ్ ఏజెంట్‌ను సత్కరిస్తున్న రవికుమార్

కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం కె.వెంకటరావు, ఏటీఎం సత్యనారాయణ, ఏఎం(టీ) కె.హనుమశ్రీ తదితరులు పాల్గొన్నారు.

12 కిలోల గంజాయి పట్టివేత

మాడుగుల : మండలంలో తాటిపర్తి చెక్‌పోస్టు వద్ద మాడుగుల పోలీసులు గురువారం ఉదయం 12 కిలోలు గంజాయి పట్టుకున్నారు. ఎస్ఐ దామోదర్ నాయుడు కథనం ప్రకారం వాహనాలు తనిఖీలు చేపడుతుండగా చెక్‌పోస్టు సమీపంలో ఆగి ఉన్న స్కూటీని పరిశీలించగా 12 కిలోలు గంజాయి బయట పడిందన్నారు. పట్టుబడిన గంజాయిని, స్కూటీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. స్కూటీలో దొరికిన రికార్డులు ఆధారంగా నిందితుల కోసం దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

భుక్తినిస్తున్న గణపయ్య

- జోరుగా వినాయక విగ్రహాల తయారీ, అమ్మకాలకు సిద్ధం
- స్థానిక కళాకారులకు ఉపాధి
- రూ.100 నుంచి 20 వేల వరకు ధరలు
- మండపాలకు పోలీసుల ముందస్తు అనుమతులు

బుచ్చెయ్యపేట : వినాయక చవితి సంబరాలకు విగ్రహాలు సిద్ధమయ్యాయి. ఉత్సవాలకు ఐదు రోజులే సమయం ఉండడంతో పలు గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలకు ర్పాట్లు జరుగుతున్నాయి. కలకత్తా, ఒడిశా ప్రాంతాలకు చెందిన బొమ్మల తయారీదార్లు పలు ఆకారాల్లో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. అడుగు నుంచి 10 అడుగుల ఎత్తులో ఉన్న వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. స్థానికేతరులు పెట్టుబడులు పెట్టి బొమ్మలు తయారీలో స్థానికులకు పనులు కల్పించి ఉపాధి చూపుతున్నారు. బొమ్మల తయారీలో, రంగులు వేయడంలో స్థానికులకు పనులు కల్పించడంతో ఇక్కడ యువకులుకు ఉపాధి దొరుకుతుంది. మేజర్ పంచాయతీ వడ్డాది, సీతయ్యపేట, రాజాం తదితర ప్రాంతాల్లో స్థానికేతరులు వచ్చి గుడారాలు ఏర్పాటు చేసికుని మట్టి, పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. నంది, హంస, ఎలుక, పాము, నెమలి వాహనాలపై కూర్చున్న వినాయకుని విగ్రహాలతో పాటు శివపార్వతుల ఒడిలో కూర్చున్న వినాయకుడు, సిద్ధి వినాయక, బుద్ధి వినాయక, సరస్వతి వినాయక తదితర ఆకారాల్లో ఆకట్టుకునే విధంగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. దసరాకి దుర్గాదేవి విగ్రహాలతో పాటు శివపార్వతుల విగ్రహాలను తయారు చేసి అమ్మకాలు చేస్తున్నారు. 31వ తేదీ వినాయక చవితి ఐదు రోజులు ఉండడంతో పలు గ్రామాల్లో యువకులు,ఉత్సవాల నిర్వాహకులు ముందుగా వచ్చి విగ్రహాలకు అడ్వాన్సు లిచ్చి ఆర్డర్లు చేసుకుంటున్నారు. విగ్రహం ఎత్తును బట్టి రూ, 100 నుంచి రూ. 20 వేల వరకు ధరల్లో వినాయక విగ్రహాలు అమ్మకాలు చేస్తున్నారు.


అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు


విగ్రహాలకు రంగులేస్తున్న కళాకారులు

రోజుకు రూ.800 ఆదాయం..



వినాయక విగ్రహాల తయారీలో నాకు పని కల్పించారు. స్థానికంగా ఉండి బొమ్మలు తయారు చేయడంతో నాకు ఉపాధి దొరికింది. పనిని బట్టి రోజుకు నాకు రూ.800 వరకు ఆదాయం వస్తుంది. ఇతర ప్రాంతాలకు వలస పోకుండా స్థానికంగా ఉండి ఉపాధి పొందుతున్నారు.

–సిహెచ్. అప్పారావు, బంగారుమెట్ట

ఉత్సవాలు సజావుగా జరపాలి



తెలుగు సంప్రదాయ పద్ధతిలో గ్రామస్తులంతా ఐక్యమత్యంగా ఉండి వినాయక సంబరాలను స్నేహ,సోదర భావంతో జరుపుకోండి. గ్రామాల్లో వినాయక మండపాలు, మైక్ సెట్టింగ్‌లకు ముందస్తు పోలీసు అనుమతులు తీసుకోవాలి. గ్రామ సచివాలయాల్లో కూడా అనుమతులు ఇస్తున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు రోడ్లపై మండపాలు,సౌండ్ బాక్స్‌లు పెట్టకుండా, రాకపోకలకు ఆటంకాలు లేకుండా పోలీసులకు సహకరించాలి.

– కె.కుమారస్వామి,ఎస్ఐ,బుచ్చెయ్యపేట

సీఆర్టీలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

పాడేరు రూరల్: ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ విద్యా విభాగంలో పని చేస్తున్న సీఆర్టీలను రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగం భీమలింగం, జిల్లా అధ్యక్షుడు ఆర్. భానుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ 2005 నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,798 మంది సీఆర్టీలు పని చేస్తున్నామన్నారు. ఎన్నికల హామీ మేరకు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను అర్హత ప్రాతిపదికన రెగ్యులరైజ్ చేయాలని కోరారు.



నినాదాలు చేస్తున్న సీఆర్టీల సంఘం సభ్యులు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు: విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ తెలిపారు. శ్రీకృష్ణాపురం బాలికల పాఠశాల, తలారిసింగి బాలుర పాఠశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, గిరిజన విలేకరుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీలో సేవాభావంతో వైద్య సేవలందించడానికి ముందుకు వచ్చిన రెడ్‌క్రాస్ బృందాన్ని, గిరిజన విలేకరుల సంఘం ప్రతినిధులను అభినందించారు. ఈ వైద్య శిబిరంలో రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, సభ్యులు లోహితాస్, రాజు, మీడియా ప్రతినిధులు సునీల్, పారిజాతం, శంకర్, మహేష్, వైద్య సిబ్బంది డాక్టర్ వి.బిందు, ఎం.మౌనిక, ఎ.గణేష్, జి.ప్రవీణ్, అనురాధ, లలిత, అప్పన్న, నాగరాజు, భూపతి, బుజ్జి, విజయలక్ష్మి, హెచ్‌ఎంలు రీమలి జాన్, మంజుల పాల్గొన్నారు.



శ్రీకృష్ణాపురం బాలికల పాఠశాలలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న పీవో గోపాలకృష్ణ

సాక్షి క్లాసిఫైడ్స్

SUPER DELUXE FLAT FOR SALE
3BHK, 1600 Sft. E/F, W/F, Car Parking, Johnson Lift, (Opp) Sky Park Office
YENDADA, GITAM ROAD.
Handover with in 3 Months
ONLY 2 FLATS AVAIL
98668 66775
96186 30772

Real Estate

FLAT FOR SALE

- **Luxury 3 BHK Flat 1600 Sft. for Sale** in Sujathanagar Very near to BRTS Road (50 Mtrs) with Poshly furnished and High end Amenities. Ph : 78934 42101 [V- 791144]
- పెందుర్తికి దగ్గర్లో అన్ని వసతులతో 2 Bed Room Flats కలవు. భీమిలి సముద్రపు ఫెసెంగ్‌తో ఫ్లాట్స్ కలవు. ఫోన్ : 81215 32500 [V-2255]
- **36 Laksh, 880 Sft. 2 BHK North &** South Facing, Car Parking, Sheela Nagar Venkateswara Colony NH-5 to 200 Matas distance. Ph : 73306 75464, 91336 49558 [V-1140]

LAND FOR SALE

- తగరపువలస "Y" జంక్షన్ పోలిపల్లి నేషనల్ హైవే ఫేసింగ్‌తో 20 సెంట్లు (1000 చ॥గ॥) కమర్షియల్ సైట్, ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకంనకు కలదు. ఆల్ కమర్షియల్ పర్పస్‌కు అనుకూలం. ఫోన్ : 76720 16183 [V-1230]

PLOT FOR SALE

- **GVMC పరిధిలో 5 లక్షలకే 116 గజాలు** స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో, దువ్వాడకి 9 కి.మీ.లో, అనకాపల్లి 7 కి.మీ.లో డైరెక్ట్ పార్టీ సేల్. ఫోన్ : 62810 62644 [V- 5207]
- కొత్తవలస ఆదిత్యనగర్ నందు ఈస్ట్ ఫేసింగ్‌లో గల 222 గజాలు (40x50) VUDA Plot అమ్మకమునకు కలదు. LP No.28/2010. ఫోన్ : 94937 07906 [V-1375]

Services

ఆయుర్వేదం

- బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 9603055647, 7995392747 [G-593]

BUSINESS OFFER

- మన విశాఖపట్నంలో అతి తక్కువ ధరలో 99% ప్యూర్ హెర్బల్ షాంపూ లభించును. మొదటి నాలుగు నెలలు కంటిన్యూగా తీసుకుంటే ఐదో నెల ఫ్రీగా ఇవ్వబడును. & ఫ్రీ డెలివర్ చేయబడును. ఫోన్ : 91215 40500 [V- 791802]

GOLD LOANS

- **లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్** తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]
- బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నది మా డబ్బుతో విడిపించి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. వెండి కూడా కొనబడును. ✆ 88978 87700 [B-773]

T.V. REPAIR

- **SVS TV రిపేర్స్ : 83677 16961** LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791214]
- **93901 94160 SK** ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రొఓవెన్, అన్ని కంపెనీలు రిపేర్ చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5206]

Wanted

- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000- 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784297]
- **Wanted Exp. Front Offce Asst.** M/F, Bell boys, House Keeping Staff for Eeesha Elite Hostel Dhabagardens. Ph : 89777 79577, 98491 29931 [V-3128]
- **Power Media Event Management Hiring** Marketing Managers with Good Communication Skills Any Degree, MBA (Male & Female). Ph : 98851 29483, 99498 48943 [V-791148]
- **Wanted Telecallers (Female) Team** Leader for Digital Media Promotion Company. Qlf : Degree, Exp. Min One Year. Salary : 10k to 25k + Incentives . Ph : 99859 27377 [V-791149]
- **NAD జంక్షన్ ఆఫీసులో పనిచేయుటకు** Male & Female జీతం మరియు కమీషన్ Basic మీద కావలెను. ఫోన్ : 77802 93389, 93904 57672 [V-1147]
- శామ్ టొబాకో ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ వారి ఉత్పత్తులను విక్రయించడానికి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాలవారీగా స్టాక్ పాయింట్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు ASM, SO మరియు ISR కావలెను. PH:9502151416, 8884553403. [S-745989]
- **INSTITUTE నందు పని చేయుటకు CENTER** Incharge, MS Office, Tally, Soft Skill & English Trainers, Cook & Sweepers కావలెను. Cont : 9963897702, 7993191213. [NA-4854]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k - 30k. ఫోన్: 9640258899 / 9640198899. [H-783623]
- ప్రముఖ బ్యూటీ పార్లర్ నందు వర్క్ చేయుటకు టెలీకాలర్స్, హౌస్‌కీపింగ్, స్పాథెరపిస్ట్‌లు కావలెను. ✆ 79935 85613, 80968 72460 [B-381]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.325/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

సర్టిఫికెట్ల సర్వీసు పూర్తి చేయాలని ఆదేశం

జి.మాడుగుల: ఏపీ సేవా పోస్టల్‌లో సర్టిఫికెట్ల సర్వీసు పూర్తి చేయాలని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లను పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ ఆదేశించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికార్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిసెంట్లతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ- క్రాప్ బుకింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏపీ సేవా పోర్టల్‌లో సర్టిఫికెట్ల సర్వీసులను సకాలంలో పూర్తి చేయాలని, ఓటర్ లిస్టులకు ఆధార్ అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. మండలంలో రెవెన్యూ పరమైన అంశాలను గురించి తహసీల్దార్ అప్పలస్వామి, రెవెన్యూ సిబ్బందితో ఆయన చర్చించారు.



మాట్లాడుతున్న పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్

20 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి

జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ రోహిణి

అరకులోయ: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 20 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధికారి డాక్టర్ పి.రోహిణి తెలిపారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండస్ట్రియల్ స్కిల్ కస్టమైజ్డ్ స్కిల్ ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 71 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. వీరందరికి వరుణ్ మోటార్స్ బజాజ్ డివిజన్ కంపెనీ ఇంటర్వ్యూలు నిర్వహించగా 20 మంది ఎంపికయ్యారని ఆమె వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్‌కుమార్ నాయక్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రామకృష్ణ, స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్లు జి.సురేష్, పి.నవీన్, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఎం.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులతో నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది

అటవీ హక్కు పత్రాల పంపిణీ



గిరిజనులతో మాట్లాడుతున్న సర్పంచ్, ఎంపీటీసీలు

హుకుంపేట: రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పాతకోట గ్రామ సచివాలయంలో 15 గ్రామాలకు చెందిన 26 మంది గిరిజనులకు అటవీ హక్కు పత్రాలను సర్పంచ్ లక్ష్మి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోడు భూముల్లో పండ్ల మొక్కలు, పంటలు వేసుకుని ఫలాలు పొందాలని కోరారు. వైస్ సర్పంచ్ కొట్టగుల్లి బాలన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: గాలికొండ పంచాయతీ పరిధిలోని సప్పర్ల, ఎస్.కొత్తూరు గ్రామాల్లో 8వ విడత అటవీ హక్కు పట్టాలను 34 కుటుంబాలకు సర్పంచ్ కాకూరి బుజ్జిబాబు, ఎంపీటీసీ సభ్యుడు అంపురంగి బొజ్జిబాబు పంపిణీ చేపట్టారు. అటవీ హక్కు చట్టం-2005 ప్రకారం పోడు భూములు సాగు చేస్తున్న ప్రతి కుటుంబానికి హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

బెల్లం ధరలు



అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు గురువారం 189 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	3,760	4,120
రెండో రకం	2,800	3,600
మూడో రకం	2,600	2,720

విశాఖ బులియన్

24 క్యారెట్స్(10 గ్రా.)	రూ.51,820
22 క్యారెట్స్(10 గ్రా.)	రూ.47,500
వెండి(కిలో):	రూ.61,100

చికెన్ ధరలు



చికెన్ (కిలో) (వెన్‌కాబ్)

బ్రాయిలర్ (లైవ్)	: రూ.117
స్కిన్	: రూ.204
స్కిన్‌లెస్	: రూ.214

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	425.00
విజయనగరం	429.00
శ్రీకాకుళం	429.00

క్లుప్తంగా...

వలంటీర్ల భర్తీకి ఇంటర్వ్యూలు



అభ్యర్థిని ఇంటర్వ్యూ చేస్తున్న ఎంపీడీవో

గూడెంకొత్తవీధి: మండలంలో ఖాళీ గ్రామ వలంటీర్ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించామని ఎంపీడీవో ఇమ్మానుయేలు గురువారం తెలిపారు. గాలికొండ, సంకాడ, దేవరాపల్లి, జి.కె.వీధి గ్రామ సచివాలయాలకు సంబంధించి ఆయా గ్రామాల్లో వలంటీర్ల భర్తీకి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఇందులో ఎంపికైన వారికి మూడు రోజుల్లో నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. ఈవోపీఆర్డీ పాపారావు, కార్యదర్శులు బాలకృష్ణ, శ్రీనివాస్, వెంకటరమణ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

అరకులోయ రూరల్: ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన ఎంతో అవసరమని వైస్ ఎంపీపీ కొర్రా సుమంజలి తెలిపారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు సుంకరమెట్ట పంచాయతీ ఎస్. బెడ్డగుడలో గురువారం ఆమె పర్యటించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇక్కడ సమస్యలను పరిష్కారం చేసేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కొర్రా గాసి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను, మాజీ సర్పంచ్ రఘునాథ్, పార్టీ సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు, యాసిన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎంపీటీసీ

డుంబ్రిగుడ: ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు గురువారం కించుమండ పంచాయతీ కొసొంగుడ ప్రాథమిక పాఠశాలను కించుమండ ఎంపీటీసీ గుజ్జెల విజయ గురువారం సందర్శించారు. ఇక్కడ ప్రతీ విద్యార్థికి కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. జగనన్న విద్యా కానుక కింద విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. అనంతరం కించుమండ ఆశ్రమ పాఠశాలను సందర్శించి మెనూ పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు విలియం కేరి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చిరంజీవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లైసెన్సు లేకుండా ప్రయాణిస్తే జరిమానా

గూడెంకొత్తవీధి: వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ అప్పలసూరి సూచించారు. గురువారం స్థానిక వారపు సంతలో జీపు, ఆటోల యజమానులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల పైబడిన వారు వాహనం నడిపేందుకు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రయాణికుల ప్రాణాలతో చెల్లగాటమాడొద్దన్నారు. అధిక మంది ప్రయాణికులను ఎక్కించొద్దని, లేనిపక్షంలో అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గిరిజన సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బంగారంపేట పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు: ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని బంగారంపేట, రాజుపేట, గుమ్మనిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం ఆమె మూడు గ్రామాల్లో 162 గడపలను తిరిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు టీడీపీ హయాంలో పాలన ఎలా ఉంది? ఇప్పుడు ఎలా ఉందో బేరీజు వేసుకోవాలని సూచించారు. అప్పట్లో కొత్త పింఛన్లు ఇవ్వడం కష్టంగా ఉంటే, ఇప్పుడు అర్హులందరికీ వస్తున్నాయన్నారు. నేరుగా ఇంటికే పింఛన్ సొమ్ము అందుతుందన్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తుందన్నారు. ఆస్పత్రికి వెళ్లకుండానే ఎంఎల్‌హెచ్‌పీల నుంచి మందులు పొందవచ్చన్నారు. ఆర్బీకేల ద్వారా రైతుల చెంతకే విత్తనాలు, పురుగు మందులు వస్తున్నాయన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. మనమంతా కలిసి 2024లో జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేయాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు జల్లి బాబులు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, మహిళా విభాగం అధ్యక్షురాలు కె. రాజులమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ అప్పన గజ్జయ్యదొర, సర్పంచ్‌లు కురుజు పెంటమ్మ, చంద్రరావు, కూడా రాజుబాబు, నత్తూరు సోమన్నదొర, జంపా రాజకుమారి, బూత్ కమిటీ అధ్యక్షుడు పొట్టిక పోతురాజు, నేతలు సురబోయిన సత్యారావు, బంటు బుజ్జి, కొప్పు రమేష్ పాల్గొన్నారు.

నాయకులు ప్రజా సేవకు అంకితం కావాలి

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



ఎంపీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, పక్కన ఎంపీపీ రాజుబాబు తదితరులు

హుకుంపేట: పార్టీ నాయకులు నిత్యం ప్రజా సేవకు అంకితం కావాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంపీపీ ప్రత్యేక గదిని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించారు. తహసీల్దారు రాజ్యలక్ష్మితో సమావేశమై రెవెన్యూ శాఖ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, ఎంపీడీవో వెంకటరమణ, ఈవోపీఆర్డీ ఉమామహేశ్వరరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సైని సత్తిబాబు, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కొర్రా నాగరాజు, పార్టీ మండల యువజన విభాగం కార్యదర్శి కోరాబు వెంకట్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం : ఎంపీపీ



అదనపు తరగతి భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్ తదితరులు

అనంతగిరి: అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. ఆమె అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఎన్ఆర్ఈజీఎస్ కింద టోకూరు, జీనబాడు, బొర్రా పంచాయతీలకు సీసీరోడ్లు మంజూరయ్యాయని, సిమెంట్ సరఫరా చేయాలని పీఆర్ అధికారులను సర్పంచ్‌లు కోరారు. ఆస్పత్రి రిఫర్ కేసులను 108 వాహనంలో విశాఖపట్నం వరకు తరలించేవిధంగా చర్యలు చేపట్టాలని జెడ్పీటీసీ గంగరాజు కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తామని తహసీల్దార్ రాంబాయి తెలిపారు. ఎంపీడీవో నగేష్, కోఆప్షన్ సభ్యుడు మదీనా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.


విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో విడత నాడు –నేడు నిధులు రూ. 24 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి భవనానికి ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ రూతు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ నాడు నేడులోని ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఉన్నాయని, విద్యాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కో ఆప్షన్ సభ్యుడు మదీనా, టోకూరు సర్పంచ్ మొస్య, కార్యదర్శి జోగరావు, నాగులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించండి

పాడేరు రూరల్: గ్రామ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఎంపీడీవో కె. సాయిని వీన్ తెలిపారు. మండలంలోని లగిసపల్లి, మినుములూరు గ్రామ సచివాలయాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. మినుములూరు అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ పాఠశాల, పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలపై సచివాలయాల్లో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయాలన్నారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టమ్మ, ఎంపీటీసీ సభ్యుడు లకే రామకృష్ణపాత్రుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'నిందితుల విడుదల సిగ్గుచేటు'



నిరసన చేస్తున్న ఐద్వా నాయకులు

అరకులోయ రూరల్: నిందితులను క్షమాభిక్షతో విడుదల చేయడం సిగ్గుచేటని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.విజయ తెలిపారు. స్థానిక అరకులోయ పోస్టల్ శాఖ కార్యాలయం వద్ద గురువారం ఐద్వా మహిళా సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2002లో గుజరాత్‌లో మహిళపై అత్యాచారం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న నిందితులకు క్షమాభిక్ష పెట్టి పంద్రాగస్టు రోజున విడుదల చేయడం దారుణమన్నారు. సంఘం నాయకులు శశికళ, రుక్మిణి పాల్గొన్నారు.

బాలిక ఆశ్రమోన్నత పాఠశాల తనిఖీ

జి.మాడుగుల: గ్రామాల్లో ప్రజలకు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి ఆరోగ్యవంతులుగా ఉంచటానికి కృషి చేయాలని ఎంపీపీ కొర్రా పద్మ తెలిపారు. పాలమామిడి పంచాయతీ కొక్కిరాపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు అందిస్తున్న భోజన వసతి, విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. సబ్ సెంటర్‌ను పరిశీలించారు. వైద్య సదుపాయం, వైద్య సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు.

పోలీసులకు బదిలీ వీడ్కోలు



పోలీసులను సత్కరిస్తున్న ఎస్ఐలు సంతోష్‌కుమార్, సంతోష్

డుంబ్రిగుడ: స్థానిక పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు శివ, కొండబాబులకు బదిలీ కావడంతో బుధవారం రాత్రి వీడ్కోలు సభ నిర్వహించారు. వీరికి పుష్పగుచ్ఛాలు అందజేసి దుశ్శాలువాతో ఎస్ఐలు సంతోష్‌కుమార్, సంతోష్ ఘనంగా సత్కరించారు. పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

49 మంది రోగులకు వైద్య పరీక్షలు



రేవళ్లులో నిర్వహిస్తున్న వైద్య శిబిరం

కొయ్యూరు: వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని రాజేంద్రపాలెం వైద్యుడు సంపత్‌బాబు సూచించారు. వర్షాకాలంలో నీరు కలుషితం మూలంగా టైఫాయిడ్ వచ్చే అవకాశం ఉందన్నారు. గురువారం రేవళ్లులో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 49 మందిని ఆయన పరీక్షించారు. వారికి తగు సూచనలు చేశారు.మందులను అందజేశారు. సీహెచ్‌వో ప్రశాంత్, ఎంపీహెచ్ఈవో బాలరాజు, హెచ్‌వీ లక్ష్మి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను నియమించాలి

డుంబ్రిగుడ: కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల ప్రకారం కించుమండ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులను నియమించాలని సర్పంచ్ చెల్లమ్మ గురువారం తెలిపారు. దీనిపై అధికారులు దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవాలని కోరారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

● డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



బూడి ముత్యాలనాయుడుకు మట్టి విగ్రహాలు అందిస్తున్న భారత నిర్మాణ ట్రస్టు సభ్యులు

మాడుగుల: ఈ నెల 31న జరగనున్న వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలనే పూజించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కోరారు. గురువారం మాడుగుల పట్టణంలోని భారత నిర్మాణ ట్రస్టు సభ్యులు తారువ క్యాంపు కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాన్ని మంత్రి బూడి ముత్యాలనాయుడుకు అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు వాడటం వలన జలకాలుష్యం నివారించవచ్చన్నారు. బావులు, చెరువులు , మంచి నీటిసరస్సుల్లో మట్టి విగ్రహాల నిమజ్జనం వల్ల అవి నీటిలో కరిగిపోతాయన్నారు. వీటి వల్ల జలకాలుష్యం జరిగి, రోగాలొచ్చే ప్రమాదం కూడా లేదని, తన మాటగా గ్రామాల్లో చెప్పాలన్నారు. ట్రస్టు సభ్యుల్ని అభినందిస్తూ, మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గత 9 ఏళ్లుగా మండలంలోని ప్రతి గ్రామానికి వేలాది విగ్రహాలు ఉచితంగా అందజేయడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలకు వివరిస్తున్నామని ట్రస్టు సభ్యుడు గోరీపట్టపు మహేష్ కుమార్ మంత్రి బూడి ముత్యాలనాయుడుకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సీహెచ్ మధు, పి.సూరిబాబు, కృష్ణ, కె.రాంకీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పునరావాస ప్యాకేజీ అమలు

● పోలవరం ప్రాజెక్టు పరిపాలన అధికారి ప్రవీణ్ ఆదిత్య



ఆర్అండ్ఆర్ అర్జీలపై గ్రీవెన్స్ నిర్వహిస్తున్న ప్రవీణ్ ఆదిత్య, సబ్ కలెక్టర్ సింహాచలం

రంపచోడవరం: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురై నిర్వాసితులైన అర్హులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయనున్నట్టు పోలవరం ప్రాజెక్టు పరిపాలన అధికారి ప్రవీణ్ ఆదిత్య అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో గురువారం సబ్ కలెక్టర్ కట్టా సింహాచలంతో కలిసి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలును కోరుతూ వచ్చిన దరఖాస్తులపై గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలంటూ కొందరు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. వచ్చిన అర్జీలను పరిశీలించి రెవెన్యూ కమిటీల ద్వారా సర్వే నిర్వహించి, ఆ నివేదిక మేరకు ప్యాకేజీ అమలు చేయనున్నట్టు వెల్లడించారు. వచ్చిన దరఖాస్తులు పూర్తి స్థాయిలో పరిశీలిస్తామన్నారు. 20 దరఖాస్తులు పరిశీలించి దరఖాస్తు దారుల నుంచి స్టేట్‌మెంట్‌లు తీసుకున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు శ్రీమన్నారాయణ, వీరభద్రరావు, డిప్యూటీ తహసీల్దారు ఎ.కుమారి, కార్తీక్ ఆర్అండ్ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

గాలికొండ వ్యూ పాయింట్‌లో పర్యాటకుల సందడి



అరకులోయ రూరల్: ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ గాలికొండ వ్యూ పాయింట్ గురువారం భారీ సంఖ్యలో పర్యాటకులు రావడంతో పరిసరాల్లో సందడి నెలకొంది. కుటుంబ సమేతంగా ఫొటోలు తీసుకుంటూ సరదాగా గడిపారు. గత కొద్దిరోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పర్యాటకుల తగ్గుముఖం పట్టారు. ఇపుడు వాతావరణం కాస్త అనుకూలించడంతో పర్యాటకు రాక పెరిగింది. ఇక్కడి సహజసిద్ధమైన ప్రకృతి అందాలతోపాటు, చల్లని వాతావరణంలో పర్యాటలకు సందడి చేశారు.

చిన్నారుల చేతుల్లో మట్టి గణపతి

ANDHRA PRADESH
AP Pollution Control Board

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP

వినాయకుని పండుగ వస్తోంది! వినాయక చవితి రోజు మీరు పుస్తకాలు, పూజలో ఉంచి, గణపతికి ఇష్టమైన మధురమైన పిండి వంటలు ఆరగింపజేసి, మీ కోరికలన్నీ కోరే సమయం ఆసన్నమైంది. అయితే మీరు పూజించాల్సిన వినాయకుణ్ని మీరే మీ చిట్టి చేతులతో తయారు చేస్తే 'గణాధిపతి' ఎంతో సంతోషించి వరాలనిస్తాడు. మాకు విగ్రహం చేయడం రాదని చింతించకండి. విగ్రహం తయారు చేసే విధానం గురించి 'సాక్షి' మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో మీకు శిక్షణనిచ్చేందుకు ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తోంది. ఈ నెల 30వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో 5 నుంచి 16 సంవత్సరాల లోపు ఉన్న బాలలందరూ పాల్గొనవచ్చు. దీనికి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేదు. బంకమట్టిని సైతం నిర్వాహకులే ఉచితంగా ఇస్తారు. మీరు దిగువ తెలిపిన నంబర్లకు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకుంటే చాలు. పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టిని ప్రతిమలుగా మలిచి, రూపొందించే విధానాన్ని నేర్పిస్తారు. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, మీరు తయారు చేసిన వినాయక ప్రతిమలను ఇంటికి తీసుకెళ్లి పూజించండి. శిక్షణకు వచ్చేవారు పాత వాటర్ బాటిల్, పాత వస్త్రం వెంట తీసుకురండి.

అవిఘ్నమస్తు.. అభీష్ట సిద్ధిరస్తు..

శిబిరం చిరునామా : రామకృష్ణ స్కూల్, ఎన్ఎస్‌టీఎల్ పక్కన, ఎన్ఏడీ జంక్షన్, విశాఖపట్నం

తేదీ: 30-08-2022 (మంగళవారం)

సమయం: ఉదయం 9.30 నుంచి 12.30 వరకు.

రిజిస్ట్రేషన్లకు సంప్రదించవలసిన

ఫోన్ నంబరు : 96660 13544



రైవాడలో కనుచూపు మేర పచ్చదనంతో కళకళలాడుతున్న వరిపొలాలు

ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి సకాలంలో వర్షాలు కురవడంతో దాదాపుగా వరినాట్లు పూర్తయ్యాయి. దీంతో రైవాడ జలాశయం ఆయకట్టులో ఎటుచూసినా పచ్చదనం పరిఢవిల్లుతోంది. రైవాడ జలాశయానికి దిగువన భూమికి పచ్చని రంగు పులిమినట్లుగా కనుచూపు మేర, పంటపొలాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. పుడమి తల్లి హరిత శోభిత సుందర దృశ్యాన్ని చూసి పర్యావరణ ప్రేమికులు పరవశించిపోతున్నారు. తమ కెమెరాల్లో బంధించి, భద్రపరచుకుంటున్నారు.

\- దేవరాపల్లి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

● ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ



కోరుకొండ ఆశ్రమ పాఠశాల నిర్మాణ పనులపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

చింతపల్లి రూరల్ : విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ హెచ్చరించారు. గురువారం మండలంలోని మారుమూల గ్రామాల పర్యటనలో భాగంగా కోరుకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, బలపం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోరుకొండ ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం తప్ప వైద్యాధికారులు, సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కోరుకొండ, బలపం ఆశ్రమ పాఠశాలలో మెనూ పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. బలపం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, డిప్యూటి వార్డెన్‌లకు షోకాజ్ నోటీసు జారీ చేయనున్నట్టు తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. విద్యార్థుల డ్రాపౌట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కోరుకొండ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఆధార్‌కార్డులు లేవని తెలుసుకున్న ఆయన, మొబైల్ ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కోరుకొండ సచివాలయంను పరిశీలించారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జోహార్ గ్రామానికి రోడ్డు, పాఠశాల భవనం మంజూరు చేయనున్నట్టు పేర్కొన్నారు. పాఠశాల భవనం మరమ్మతులకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మితో కలిసి తాజంగి రిజర్వాయర్‌లో బోటు షికారును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఈఈ డీఈఆర్ఎం రాజు, డీఈఈ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

థియేటర్లలో లైగర్ సందడి



అభిమానుల మధ్య పూరీ సోదరుడు ఎమ్మెల్యే గణేష్, పూరీ సతీమణి లావణ్య



అభిమానుల తీన్‌మార్ డ్యాన్సులు

● లైగర్ రిలీజ్‌లో అభిమానుల కోలాహలం
● కుటుంబంతో కలిసి సినిమా చూసిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన లైగర్ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కావడంతో నర్సీపట్నంలో అభిమానుల సందడి నెలకొంది. పూరీ అభిమానులు పట్టణంలో పెద్ద పెద్ద కటౌట్లు ఏర్పాటు చేశారు. రాజు థియేటర్ వద్ద అభిమానుల కోలాహలం మిన్నంటింది. పాన్ వరల్డ్ సినిమాగా విడుదలవడం, దర్శకుడు పూరీ జగన్నాథ్ ఈ ప్రాంతానికి చెందిన వారు కావడంతో అభిమానులు అంబరాన్నంటేలా సంబరాలు జరిపారు. అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూరీ జగన్నాథ్ సోదరుడు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, పూరీ సతీమణి లావణ్య, కుమార్తె పవిత్ర కుటుంబ సభ్యులతో రాజు థియేటర్‌లో సినిమాను తిలకించారు. ఎమ్మెల్యే రాకతో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పూరీ అభిమానులు సినిమా చూసేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పూరీ కుటుంబ సభ్యులు సినిమాకు రావడంతో థియేటర్ వద్ద మరింత సందడి నెలకొంది. అభిమానులు భారీ ఎత్తున బాణాసంచా పేల్చారు. బాణాసంచా కాల్పులు, అభిమానుల సందడితో థియేటర్ మారుమ్రోగింది. సినిమా తిలకించిన అనంతరం థియేటర్ ఆవరణలో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే గణేష్, పూరీ సతీమణి లావణ్య, కుమార్తె పవిత్ర, ఎమ్మెల్యే సతీమణి కళావతి కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా పూరీ సతీమణి లావణ్య మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సినిమా మంచి విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సినిమా చూసిన ప్రతీ ఒక్కరు బాగుందనడం తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణతో చిత్రం ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మా కుటుంబ సభ్యులు అందరితో కలిసి సినిమా చూడటం తనకు మంచి అనుభూతినిచ్చిందన్నారు.